భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

13, డిసెంబర్ 2025, శనివారం | భారత్ సమాచార్

# ఇందిరమ్మ ఇళ్లు, మంచినీటి హామీతో దశరథ్ ప్రచారం



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా**: మంతూర్ అందనగరం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా దశరథ్ గౌడ్ తన ఎన్నికల హామీలను ప్రజలకు తెలిపారు. పేదల కోసం ఉచితంగా ఇందిరమ్మ ఇళ్లు, ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా, సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ఆడపిల్ల పుట్టినప్పుడు రూ.2వేలు ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న దశరథ్ గౌడ్, తనను కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని, గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తానని విజ్ఞప్తి చేశారు.

© 2025 Bharath Samachar